తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
29 మార్చి 2024
పేజీలు : 08
Follow :



## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో
# విజయం మాదే

- స్థానిక సంస్థల బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కృతనిశ్చయంతో ఉంది
- ఎంపిటిసి ల ఆత్మ గౌరవానికి భరోసా కల్పిస్తాం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు హక్కు ను వినియోగించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్ లను కనీసం మనుషులుగా కూడా గౌరవించలేదని, వారు ప్రజలచేత ఎన్నుకున్న నాయకులు అన్న విషయాన్ని కూడా గుర్తించలేని స్థితిలో వారు ఇన్నాళ్లు ఉన్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ సభలో  స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని , స్థానిక సంస్థలను పటిష్టంగా తయారు చేసినప్పుడే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయని, స్థానిక సంస్థల బలోపేతానికి కృతనిశ్చయంతో ఉన్నామని  మహబూబ్ నగర్ బహిరంగ సభలో స్పష్టం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రతిఒక్కరు ఇప్పుడు స్వేచ్ఛను కోరుకుంటున్నారన్నారు.

మిగతా2లో



## కార్యకర్తలను కడుపులో పెట్టి
# కాపాడుకుంటా

- కాంగ్రెస్ నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి
- నవీన్ గుప్తా ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు

**శివ్వంపేట మార్చి 28 జనం సాక్షి :**
కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తను అన్ని విధాల వారికీ అండగా ఉండి, వారిని కడుపులో పెట్టి కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. ఆవుల రాజిరెడ్డి 53వ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన శివ్వంపేటలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రోడ్డుపై  రాజిరెడ్డి కోసం వేచి ఉండి, రాజిరెడ్డి రాగానే ఓపెన్ టాప్ జీప్ ఎక్కించి అతనిపై గులాబీ పూల వర్షాన్ని కురిపించారు. 2లో..



## జనంసాక్షి వార్తకథనానికి స్పందించిన అధికార యంత్రాంగం

**మల్దకల్ మార్చి 28 (జనం సాక్షి)**
ఈ గోడ రాతలకు ఎన్నికల కోడ్ వర్తించదా..అనే వార్తకు జనంసాక్షి పేపర్ లో వచ్చిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించి వెంటనే గోడ రాతలను తూడిపి వేశారు.గురువారము జనం సాక్షి కథనానికి స్పందించినందుకు జనంసాక్షి తరఫున అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

- జిల్లాలో పోలింగ్ 99.69 శాతం
- ఓటుహక్కు వినియోగించుకున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు
- ఏప్రిల్ 2న మహబూబ్ నగర్‌లో కౌంటింగ్ 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# కాంగ్రెస్ గెలుపు ఖాయం

### దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మన జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎమ్మెల్సీ ఎన్నికలే కాకుండా వచ్చే ఎంపీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవబోతున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరోలని ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ  మహబూబ్ నగర్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ కు కనీసం పోటీ ఇచ్చే స్థితిలో బిజెపి లేదని, బిఆర్ఎస్ పార్టీకి డిపాసిట్ కూడా రాదన్నారు. బిజెపికి నాయకులు గతిలేక, కాంగ్రెస్ తో పోటీ పడలేక కాంగ్రెస్ నాయకులతో ఫోన్లో మాట్లాడి మద్దతు అడిగే స్థాయికి బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ దిగజారారని ఆయన ఎద్దేవా చేశారు. అటు ప్రజల్లో మద్దతు లేక, నాయకులు స్పందించకపోవడంతో డీకే అరుణ మీడియాలో అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, ముఖ్యంగా పూటకో పార్టీ మారే డీకే అరుణకు ముఖ్యమంత్రిని, రాహుల్ గాంధీ ని విమర్శించే స్థాయి, నైతిక అర్హత లేదన్నారు. ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికలు కాదు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించబోతుందని జిఎంఆర్ అన్నారు.

## గెలుపు తథ్యం..
# మెజార్టీ మీదే ఆశలు

### ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి)**



ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని, మెజార్టీ మీదే తమ చూపు ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించి తన గెలుపును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తానన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఎన్నో రకాలుగా వారిని అవమానించిందని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి న్యాయం జరుగుతుందని, వారికి గౌరవం దక్కుతుందని భావించి వారు తమకు ఓటు వేశారని, అందుకే గెలుపు కాదు మెజారిటీ కోసం చూస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్న రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రవి నాయక్, ఎన్నికల పరిశీలకులు వాణి ప్రసాద్, ఎస్పి, ఎన్నికల సిబ్బందికి  ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 28(జనం సాక్షి):

నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి నియోజకవర్గాల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 4 గంటల వరకు అర్హులైన ప్రజా ప్రతినిధి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్ ఏప్రిల్ 2 న మహబూబ్ నగర్ లో జరగనున్నది. గురువారం పోలింగ్ సమయం ముగిసే సమయానికి 319 ఓట్లకు గాను 318 ఓట్లు పోలయ్యాయి. 99.69 పోలింగ్ శాతం నమోదయ్యింది. ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారి సీతారామారావు ఎన్నికల సరళిని పరిశీలించారు. కొల్లాపూర్ 6 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 67 మంది ఓట్ల గాను 67 ఓట్లు 100 శాతం పోలయ్యాయి. నాగర్ కర్నూల్ 7 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 101 ఓట్ల గాను100 ఓట్లు 99.99 శాతం పోలయ్యాయి. అచ్చంపేట 8 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 79 ఓటర్లకు గాను ఓట్లు 79 తో 100 శాతం పోలయ్యాయి. కల్వకుర్తి 9 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 72 ఓటర్లకు గాను 72 ఓట్లు 100 శాతం పోలయ్యాయి. గురువారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ కలెక్టరేట్ నుండి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పోలింగ్ సరళిని 4 పోలింగ్ కేంద్రాల అధికారులతో ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి సీతారామారావు నాగర్ కర్నూల్ జడ్పీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేలా కృషి చేసిన అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అభినందనలు తెలిపారు.

# మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం మాదే

మొదటి పేజీ తరువాయి..

అందుకే మేము ప్రజాస్వామ్య పద్ధతిలో మా అభ్యర్థి జీవన్ రెడ్డి కి ఓటు వేయాలని అభ్యర్థించామని, రాష్ట్ర ఎంపిటిసిల సంగం అధ్యక్షుడు సైతం రాష్ట్ర ముఖ్య మంత్రితో మాట్లాడిన తర్వాత, ఎంపిటిసిల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తాం అని వారికి ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసాతో వారు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వేసిన నామినేషన్‌ను ఉపసంహరణ చేసుకున్నారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 మంది ఎమ్మెల్యేలం ఎవరము క్యాంపు రాజకీయాలు చేయలేదని, ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రయత్నం లో ఉన్నామని, కానీ దేశంలో చక్రం తిప్పుతామని, కాబోయే ముఖ్యమంత్రి అంటూ ప్రచారాలు నిర్వహించుకున్న కల్వకుంట్ల వారసుడు ఇప్పుడు కేవలం ఒక్క ఎమ్మెల్సీ సీటు కోసం దిగజారుడు రాజకీయాలకు చేస్తూ గోవాలో ఎంపిటిసి సభ్యులతో కలిసి జల్సాలు చేస్తున్నారని ఆయన అక్కడ ప్రవర్తించిన తీరును చూస్తే జుగుప్సాకరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎంత ప్రయత్నించినా ఫలితం మా వైపే ఉందని 80 శాతం ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. వ్యాపారులను, రాజకీయ నాయకుల ను లక్ష్యంగా చేసుకుని ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి , రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను సైతం ధ్వంసం చేసి నిస్సిగ్గుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, పోలీసు వ్యవస్థ ను సైతం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ దుర్మార్గపు పాలన ఆ దుర్మార్గపు పాలన అంతమై ప్రజా పాలన రావడంతో అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్తులు స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్ కు అండగా ఎంపిటిసిలు నిలుస్తున్నారని ఆయన తెలిపారు.

# కార్యకర్తలను కడుపులో పెట్టి కాపాడుకుంటా

మొదటి పేజీ తరువాయి..

తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రోడ్డు నుంచి నవీన్ గుప్తా ఇంటి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజె సౌండ్లు, పటాకుల భారీ శబ్దాలు, కళాకారులు ఆటపాటలతో నాభూతో నా భవిష్యతి అనే విధంగా రాజిరెడ్డి 53వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆ తర్వాత నవీన్ గుప్తా ఇంటి వద్ద ఏర్పాటుచేసిన సభలో రాజిరెడ్డి చేత 53 కేజీల కేకును కట్ చేయించి, శాలువాలతో రాజిరెడ్డిని ఘనంగా సత్కరించి, ఆయనకు ఖడ్గాన్ని బహూకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్‌లో కాంగ్రెస్‌ను గెలిపించేంతవరకు నర్సాపూర్ విడిచిపోను అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మీరిచ్చిన ఆశీర్వాదమే నాకు సంకల్ప బలమన్నారు. మానవత్వం కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, త్వరలోనే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయనీ, ప్రతి గ్రామంలో మన సంఖ్యను మన బలాన్ని పెంచుకోవాలని అందుకోసం నాయకులు, కార్యకర్తలు పరస్పరం సహకరించుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఏ గ్రామంలో ఉన్న పార్టీ నాయకులు, గ్రామానికి నాయకత్వం వహించాలని, చిన్నచిన్న సమస్యలు మీరే పరిష్కరించాలని, తనదాక తీసుకురావద్దని ఆయన నాయకులకు, శ్రేణులకు హితబోధ చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో గ్రూపులకు ఎలాంటి తావు లేకుండా పార్టీ ఏ కార్యక్రమం వచ్చినా మనమందరం కలిసికట్టుగా దాని విజయవంతం కోసం కృషి చేద్దామన్నారు. గ్రామాలలో ఎలాంటి ఘర్షణ వాతావరణం అవసరం లేదని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ప్రజలతో ప్రేమపూర్వకంగా మెదిలి వారి ఆప్యాయతను చురగొణాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతిరోజు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

### జననేత మన రాజన్న

జనం మెచ్చిన జననేత మన రాజన్న అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తాలు స్పష్టం చేశారు. కేవలం ఒక నెల రోజుల వ్యవధిలోనే నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల మనస్సును చిరుగొనగలిగిన గొప్ప వ్యక్తి మన రాజిరెడ్డి అన్నారు. ఆ ఓటమి, ఒక ఓటమి కాదని రేపటి గెలుపుకు నాందిగా తీసుకొని కలిసికట్టుగా పని చేస్తామన్నారు. మండల కేంద్రమైన శివంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి నవీన్ గుప్తా ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను సంబరంగా నాభూతో నా భవిష్యతి అనే విధంగా నిర్వహించడంపై కాంగ్రెస్ పార్టీ తాలూక, జిల్లా నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు నవీన్ గుప్తాను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు కమలాపుల్ సింగ్, ఉమా లక్ష్మీ కాంతారావు, నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, పెద్దగొట్టిముక్క మాజీ సర్పంచ్ మన్నే నర్సింలు, దొంతి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ వారాల గణేష్, మైనార్టీ నాయకులు సయ్యద్ దావూద్, షేక్ అలీ, అరుణ్ కుమార్, అయ్యగారి యాదగిరి, సురేందర్ రెడ్డి, వజ్జ శ్రీనివాస్, వజ్జ నగేష్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, వంజరి గౌరీ శంకర్, ఈసారపు రాజు, సరిగారి నారాయణ, సరిగారి హరికృష్ణ, వర్రె మల్లేష్ యాదవ్, వర్రె మహేష్ యాదవ్, లతో పాటు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేట జిల్లా బార్ అసోసియేషన్ కోశాధికారిగా ఆడెం శ్రీనివాస్

మక్తల్ మార్చి 28 (జనంసాక్షి)

నారాయణపేట జిల్లా బార్ అసోసియేషన్ కోశాధికారిగా మక్తల్ వాసి ఆడెం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కోశాధికారిగా ఆడెం శ్రీనివాస్‌ను సభ్యులందరూ సమిష్టిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆడెం శ్రీనివాస్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఇటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చెన్నారెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు శాలువా కప్పి సత్కరించి, అభినందనలు తెలిపారు.




## తాటి నరసప్ప మరణం పేట సాహితీ పీఠానికి తీరని లోటు

మక్తల్ మార్చి 28 (జనంసాక్షి)



ప్రముఖ కార్టూనిస్టు, కవి, చిత్రకారుడు, తెలుగు భాషా పండితుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు తాటి నరసప్ప మరణం నారాయణపేట సాహితీ పీఠానికి, ఉమ్మడి పాలమూరు జిల్లా తెలుగు భాషా ప్రియులకు తీరనిలోటని టీవీవీ ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాటి నర్సప్ప నిరంతరం వర్తమాన కాలంలో జరుగుతున్న అంశాలపై కార్టూన్ లుగీస్తూ ప్రముఖుల మనసులు చూరగొన్నారని తెలిపారు.అతడు ఉపాధ్యాయుడి జీవితం ప్రారంభించి విద్యార్థులకు మంచి విద్యా బుద్దులు బుద్దులు నేర్పించారని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుగు భాష ప్రియులను కోరారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## వివాహాది శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ మార్చి 28 (జనంసాక్షి)

నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం జరిగిన పలు వివాహాది శుభకార్యాల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణ వాడలోని వెంకటేశ్వర స్వామి ఆలయం లో కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ సోదరుడి వివాహానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దీంతోపాటు పగిడిమర్రి, ఇతర ప్రాంతాల్లో జరిగిన శుభ కార్యాలకు సైతం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

## ఎచ్‌పి నేత ప్రముఖ చిత్రకారుడు తాటి అస్తమయం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

విశ్వహిందూ పరిషత్ సీనియర్ నాయకుడు ప్రముఖ డ్రాయింగ్, తెలుగు పండిత్ తాటి నర్సప్ప గురువారం అనారోగ్యంతో అస్తమయమయ్యారు. తాటి నర్సప్ప అంటే తెలియని వారు లేరు డ్రాయింగ్ లో గొప్ప స్టైల్, ప్రముఖ తెలుగు భాష పండితులు, డ్రాయింగ్ మాస్టర్, చిత్రలేఖనంలో తనదైన శైలిలో రాణిస్తూ ఎంతోమంది విద్యార్థి, విద్యార్థులతో పాటు యువకులకు మార్గదర్శనంతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఎలాంటి మచ్చ లేకుండా పద్మశాలి సంఘం,, విశ్వ హిందూ పరిషత్, శిశు మందిరాలతో పాటు వివిధ సంఘాల్లో సామాజిక సేవనే తనవంతు సేవ చేస్తూ అందరితో కలిసి ఉండడం అతని గొప్పతనం. అలాంటి తాటి నర్సప్ప ఇక లేరని జీర్ణించుకోలేక పోతున్నారు. ఆయన మృతి పట్ల విహెచ్‌పి శుమందిర్ విద్యాపీఠం ప్రతినిధులు,బిజెపి నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రజా పాలనలో నిరుద్యోగులపై ఫీజుల మోత

## భారీగా పెంచిన టెట్ ఎంట్రన్స్ టెస్ట్ ఫీజులు వెంటనే తగ్గించాలి



**చిన్న శంకరం పేట మార్చి 28 జనం సాక్షి**

ఏలిజిబుల్ టెస్ట్(టెట్)ఎంట్రన్స్ టెస్ట్ ఫీజును భారీగా పెంచారని వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులపై ఫీజుల మోత మోగించడం సరైనది కాదని వెంటనే ప్రభుత్వం స్పందించి పెంచిన ఫీజులు తగ్గించాలి. మండల యువత ప్రధాన కార్యదర్శి అత్తెల్లి నాగరాజ్ మాట్లాడుతూ గతంలో టెట్ ఎంట్రన్స్ ఫీజు ఒక్కో పేపర్ కి కేవలం రూ.400 మాత్రమే ఉందని,కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో పేపర్ కి రూ.1000 ఒక్కేసారి భారీగా పెంచిందని ఆయన తెలిపారు. గతంకంటే ఒక్క పేపర్ వ్రాసే వారిపై అదనంగా రూ.600,రెండు పేపర్స్ వ్రాసే వారిపై రూ.1200 రూపాయల భారం పడుతుందని, ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది అభ్యర్థుల పైననే తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. టెట్ దరఖాస్తు ఫీజులు పెంచడం ఈ ప్రభుత్వానికి సరైనది కాదని నిరుద్యోగ యువకులు అనేక ఆశలతో నిరుద్యోగులు,యువత కాంగ్రెస్ ఓటు వేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యంగా నోటిఫికేషన్ల దరఖాస్తు ధరలు తగ్గిస్తామని ప్రకటించారని ఇప్పుడు పెంచడం ఏమిటి ఆయన ప్రశ్నించాడు.

## శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయానికి ఒక లక్ష 16 వేల రూపాయలు విరాళం

**సదాశివపేట మార్చి 28 జనం సాక్షి :**



సదాశివపేట పట్టణ శ్రీకృష్ణ నగర్ కాలనీలోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయానికి 1,16,000 నగదును అందజేసిన వేణుమాధవ్. శ్రీకృష్ణ నగర్ కాలనీలో నీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ ఒక్క లక్ష ఒక వెయ్యి 116 రూపాయలను ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో తాను భాగం పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ అభివృద్ధికి నిరంతరంగా తనవంతుగా కృషి చేస్తానన్నారు. పంచముఖ హనుమాన్ దివ్య ఆశీస్సులు వేణుమాధవ్, కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.



## మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బుట్టి సత్యనారాయణ

**చేర్యాల మార్చి 28 (జనం సాక్షి) :**

జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బుట్టి సత్యనారాయణను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మాలల ఐక్యత, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే దిశగా కుల బాంధవులను నడిపిస్తున్నందుకుగాను అంబేద్కర్ పులే బావజలాలను వ్యాప్తి చేసినందుకుగాను గుర్తించి మరింత బాధ్యత పెంచుతూ జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ సూచన మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, జాతీయ, రాష్ట్ర నాయకుల సమక్షంలో హైదరాబాదులో నియామక పత్రాన్ని అందజేశారు. తమ నియమానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, జాతీయ కమిటీ రాష్ట్ర కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ఐఏయూవైఎస్ఏ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**కోహెడ మార్చి 28 (జనంసాక్షి)**

యువతలో సేవాభావాన్ని పెంచి, సమాజం పట్ల వారి బాధ్యతను వారికి తెలియజెప్పి, మంచి పౌరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో, ఇంటర్నేషనల్ ఓమౌజయ యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థను ఎస్.పి.మ్యాస్ట్రో స్థాపించి, ఆయన మార్గదర్శకత్వంలో యువతకు నిరంతరం పలు రకాల సేవలు అందించడం జరుగుతుందని సంస్థ సభ్యులు వెంకటరమణ తెలిపారు. గురువారం ఐఏయూవైఎస్ఏ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని, కోర్ టీమ్ వారి సహకారంతో, 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐఏయూ వైఎస్ఏ సభ్యులు రాజ్ కుమార్, అక్షిత్, అజయ్,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ

**రాయికోడ్ మార్చి 28 (జనం సాక్షి)**

రాయికోడ్ మండల పిప్పాడుపల్లి గ్రామంలో నూతనంగా చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బర్దిపూర్ ఆశ్రమము అప్పగారు, మరియు వివిధ స్వామీజీలు విగ్రహావిష్కరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ యువత చత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడుచుకోవాలని వారి స్ఫూర్తిగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పటేల్. మాజీ జెడ్పిటిసి లు అంజయ్య, సుభాష్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పటేల్. బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్., కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగిశెట్టి, స్థానిక ఎంపిటిసి కృష్ణ, స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మి అనిల్, రాయికోడ్ మండల ప్రజా ప్రతినిధులు ,సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామ ప్రజలు చత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణీ

**కోహెడ మార్చి 28 జనం సాక్షి:**

మండలం వింజపల్లి గ్రామంలో కరీంనగర్ డైరీ వారి సహకారంతో వింజపల్లి వాస్తవ్యులు అక్కరవేని లింగయ్య కుమార్తె వివాహానికి వింజపల్లి పాల సహకార సంఘం అధ్యక్షులు కొమ్ముల శేఖర్ రెడ్డి సంఘ డైరెక్టర్ల తో కలిసి పుస్తె,మట్టెలను అందించారు. అడబిడ్డలకు ప్రోత్సాహకం అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న డైయిరీ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వింజపల్లి తాజామాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, స్థానికులు దూలం శ్రీనివాస్, సామ సత్తిరెడ్డి, కొమ్ముల మోహన్ రెడ్డి, నేదునూరి తిరుపతి, గర్రెపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన టీచర్ ఎలిజిబిలిటీ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలి

### – సీపీఐ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి

**చేర్యాల మార్చి 28 (జనం సాక్షి)**

టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫీజును వెంటనే తగ్గించాలని సిపిఐ మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫీజును ఏకంగా 10 రేట్లు పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఒక్క పేపర్ రాస్తే 200, రెండు పేపర్లు రాస్తే 300 రూపాయలు ఉండేదన్నారు. కానీ నేడు ఒక పేపర్ రాస్తే వెయ్యి రూపాయలు రెండు పేపర్లు రాస్తే 2000 అంటే పది రేట్లు ఫీజును పెంచారన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పునరాలోచన చేసి గతంలో ఉన్న ఫీజునే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## వివాహానికి వస్తే మెట్టేలను బహుకరించిన బండారి దంపతులు

**శివ్వంపేట మార్చి 28 జనంసాక్షి :**

మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన మంగలి పద్మ –బలరాం దంపతుల కూతురు అరుణ వివాహానికి గురువారం ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత బండారి సంతోష గంగాధర్ దంపతులు వివాహానికి కంటే ముందే కళ్యాణ మండపానికి చేరుకొని పెళ్లికూతురు తల్లిదండ్రులకు పుస్తె మెట్టేలను అందజేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంతోమంది ఆడపిల్లల పెండ్లిలకు తోబుట్టువుగా నిలిచి, నర్సాపూర్ నియోజకవర్గంలోనే బండారి గంగాధర్ సాధారణ ప్రజలందరి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో బీజీఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, జిల్లా నాయి బ్రహ్మ సంఘం అధ్యక్షుడు స్వామి, నర్సాపూర్ న్యాయవాది జాఫర్, బోరబండ మంగలి మల్కయ్య, మంగలి వెంకట్, నారాయణ, మంగలి వెంకటేశం, మంగలి శ్రీను, మంగలి అశోక్, బండారి ప్రవీణ్, సంతోష్, పెద్దపులి సతీష్, బండారి క్రాంతి, పవన్ లతో పాటుగా గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## ఏక పక్షంగా పేట బార్ అసోసియేషన్ ఎన్నిక

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట బార్ అసోసియేషన్ ఎన్నిక గురువారం ఏక పక్షంగా జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రఘువీర్ యాదవ్,మల్లికార్జున్,ఇదివరకటి అధ్యక్షుడు దామోదర్ గౌడ్ పోటీ చేశారు. అయితే మొత్తం 58మంది న్యాయవాదుల్లో మల్లికార్జున్ కు మూడు,రఘువీర్ యాదవ్‌కు 10ఓట్లు రాగా దామోదర్ గౌడ్ కు45ఓట్లు వచ్చాయి.దాంతో దామోదర్ గౌడ్ భారీ మెజార్టీ తో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా దామోదర్ గౌడ్ ఎన్నికయ్యారు.అనంతరం పూర్తి కమిటీనీ ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా నందు నామాజీ, ప్రధాన కార్యదర్శిగా చెన్నారెడ్డి, కార్యదర్శి గా భీం రెడ్డి మళ్ళీ ఎన్నికయ్యారు. కోశాధికారిగా శ్రీనివాస్,స్పోర్ట్స్ కార్యదర్శి ఫాయాజ్ తౌసిక్,లైబ్రెరీ కార్యదర్శిగా మేజర్ అహ్మద్ ఎన్నికయ్యారు. అనంతరం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులను న్యాయవాదులు ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు.



## బిజెపి,టిడిపి గుర్తులకు ముసుగులు

### కాంగ్రెస్, బిఆర్ఎస్ గుర్తులకు వెలుగులు

**మల్దకల్ మార్చి 28 (జనం సాక్షి)**

మల్దకల్ మండలంలోని కుర్తిరావుల చెరువు గ్రామంలో ఎన్నికల నియమ నిబంధనలకు తుంగలో తొక్కి ఎన్నికల కమీషన్ ఆదేశాలను ధిక్కరిస్తూ ఏమాత్రం పట్టిచ్చుకోకుండా నిబంధనలకు వ్యతిరేకంగా ఆయా రాజకీయ పార్టీలకు చెందిన కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ జెండా గుర్తులకు ముసుగులు పెట్టకుండా, కేవలం బిజెపి,టిడిపి పార్టీ జెండా గుర్తులకు ఒక ముసుగులు పెట్టడం ఎంతవరకు సమంజసం అంటూ గురువారం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ సమయంలో గ్రామాల్లో గోడలపై ఉన్న వ్రాతలను చెరిపివేస్తూ...జెండా కట్టలకు ఉన్న గుర్తులపై ముసుగులు పెట్టాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు గ్రామస్థులు అధికారులు మండిపడితున్నారు. ఎన్నికల నియమ నిబంధనలను బేఖాతరు చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శిని, స్పెషల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## బిజెపి నాయకుడు శేషంపల్లి నర్సింహులును పరామర్శించిన శేషంపల్లి నర్సింహులు

**మల్దకల్ మార్చి 28 (జనం సాక్షి)**



మండలంలోని శేషంపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల నాయకుడు నర్సింహులు దినసరి వృత్తిరీత్యా పదిరోజుల క్రితం గద్వాల మండలంలోని పరుమాల గ్రామ శివారులో కోళ్ల ఫారం షెడ్డుకి సంబంధించి పనులు చేస్తున్న సమయంలో షెడ్డుకు పై భాగాన ముప్పై ఫీట్లకు పైభాగం నుండి క్రిందపడిపోవడంతో వెన్నెముక విరిగింది. ఆపరేషన్ నిమిత్తమై హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకొని అదే ఆస్పత్రిలో అడ్మిట్ అయిన విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు శేషంపల్లి నర్సింహులు గురువారం అపోలో ఆసుపత్రికి చేరుకొని నర్సింహులును పరామర్శించారు. నర్సింహులు ఆరోగ్యం పట్ల భగవంతుడు తోడుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చవ్వ మోహన్ కుమార్ యాదవ్

వనపర్తి బ్యూరో మార్చి 28 (జనంసాక్షి)

వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చవ్వ మోహన్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు.గురువారం బార్ అసోసియేషన్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఎన్నికలలో కిరణ్ కుమార్ పై 17 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ఉత్తరయ్య తెలిపారు.అయితే వరుసగా రెండవసారి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మోహన్ కుమార్ యాదవ్ గెలుపొందారు.బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బాలనాగయ్య, మహిళ ప్రతినిధిగా శ్రీదేవి ఈ ఎన్నికల్లో పోటీలో నిలిచి గెలుపొందినట్లు తెలిపారు.అదే విధంగా ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య, బ్రహ్మయ్య చారి, సహాయ కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా ఆంజనేయులు, క్రీడల అధికారిగా రామ్ దూళి, గ్రంథాలయ కార్యదర్శిగా కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులుగా రాజు, రియాజ్ అహ్మద్, త్రినాథ్, తిరుపతయ్య ,వేద వ్యాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన




కమిటీ సభ్యులకు న్యాయవాదులు,ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారిలు రఘు, ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.



## బీరప్ప కల్యాణానికి బీర్ల ఐలన్నకు ఆహ్వానం

**చేర్యాల మార్చి 28 (జనం సాక్షి)**

కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరప్ప-కామరతి కళ్యాణం ఏప్రిల్ 1న చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో జరగనున్న నేపథ్యంలో ఈ కళ్యాణానికి హాజరు కావాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను చేర్యాల నియోజకవర్గ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కల్యాణ ఆహ్వాన పత్రికను అందజేశారు.



## బోయిని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు

**సదాశివపేట మార్చి 28 జనం సాక్షి :**

సదాశివపేట పట్టణంలోని శ్రీమతి. శ్రీ.బోయిని పద్మావతి గురు చరణ్ గారి కుమార్తె దీపిక, కన్నయ్య ముదిరాజ్‌ల వివాహం సదాశివపేట పట్టణ సమీపంలోని బుర్లే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఇట్టి వివాహానికి పులిమామిడి రాజు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఇట్టి కార్యక్రమంలో అమ్మాయి మేనమామలు నల్ల రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, నల్ల సాయికుమార్, వినోద్, పి ఎమ్ ఆర్ యువసేన నాయకులు అనిల్ రాగం, చిన్న, గుణాకర్, తాలెల్మ రాము, పిట్టల రమేష్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ వెంకప్ప నుండి ప్రాణహాని ఉందని ఎస్పీకు ఫిర్యాదు

**గద్వాల నడిగడ్డ, మార్చి 28 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ సర్కిల్ ఆఫీసులో పనిచేసే కానిస్టేబుల్ వెంకప్ప నుండి తనకు ప్రాణహాని ఉందని శాంతినగర్ కు చెందిన ఎస్.కె జహంగీర్ భాష గురువారము శాంతినగర్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ రితిరాజ్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. 2017లో ఆ కారణంగా అప్పటి ఎస్సై పి. మహేందర్, అప్పటినుండి ఇప్పటివరకు అక్కడే పనిచేస్తున్న వెంకప్ప తనను విపరీతంగా కొట్టడంతో అప్పట్లోనే అలంపూర్ కోర్టులో కేసు వేశానని, అప్పటినుండి నాపై కక్ష సాధింపు చర్యగా 23 ఫిబ్రవరి 2023 న కోర్టులో ఉన్న కేసును వాపసు తీసుకుంటావా లేకపోతే నీ అంత చూస్తాను అని, గత పది సంవత్సరముల నుండి ఈ పోలీస్ స్టేషన్‌లో నేను పనిచేస్తున్నానని నన్ను ఎవరు ఏమి చేయలేరని, నీవు కేసు వాపాసు తీసుకోకపోతే చంపుతానని బెదిరించాడని ఈ విషయాన్ని గతంలో పై అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోలేదని, తమకు సంబంధించిన సాక్షులను కూడా బెదిరిస్తున్నాడని, తమపై ఎవరికి ఫిర్యాదు చేసిన నాకు ఏం కాదులే నేను పోలీసులు కాబట్టి నేను పదవి విరమణ అయ్యేంతవరకు శాంతినగర్ పోలీస్ స్టేషన్‌లోనే పని చేస్తానని అని బెదిరిస్తున్నాడని కానిస్టేబుల్ బెదిరింపులకు తన ప్రాణానికే హాని కలిగించే కానిస్టేబుల్ ఎంకప్పను శాంతినగర్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి బదిలీ చేయాలని లేకపోతే ఆ కానిస్టేబుల్ నా ప్రాణాలు తీస్తాడనీ ఎస్పీ కి ఫిర్యాదు చేయగా కానిస్టేబుల్ వెంకప్ప పై శాఖా పరమైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపినట్టు జహంగీర్ తెలిపారు.

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

మక్తల్ మార్చి 28 (జనం సాక్షి)

నారాయణపేట బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో నూతన కార్యవర్గాన్ని మక్తల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగినటువంటి ఎన్నికలలో నారాయణ పేట జిల్లా సీనియర్, జూనియర్, సివిల్ కోర్టు, జిల్లా కోర్టు అడ్వకేట్స్ ఈ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షునిగా సీనియర్ అడ్వకేట్ దామోదర్ గౌడ్, మల్లికార్జున్ అడ్వకేట్ మరియు రఘువీర్ యాదవ్ అడ్వకేట్



పోటీలో నిలిచారు. జనరల్ సెక్రెటరీగా సీనియర్ అడ్వకేట్ చెన్నారెడ్డి, కోశాధికారిగా సీనియర్ అడ్వకేట్ ఆడేం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడి పదవికి జరిగిన ఎన్నికలో సీనియర్ అడ్వొకేట్ దామోదర్ గౌడ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా బార్ ఆసోసియేషన్ నారాయణపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని అంబేద్కర్ యువజన సంఘం.మక్తల్ అధ్యక్షులు కె. కురుమయ్య, మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జె.నర్సిములు గారు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ హన్మేష్, నవీన్, రాజశేఖర్, కే నరసింహులు, కురుమయ్య గౌడ్, కృష్ణ గౌడ్, రవికుమార్, కాళేశ్వర్, శ్రీకాంత్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.